


గ్రూప్-2 నోటిఫికేషన్ విడుదల చేయండి

అవగాహన సదస్సులో లక్ష్మణరావు డిమాండ్

ప్రజాశక్తి-తిరుపతి టౌన్: గ్రూప్-2 అవగాహన సదస్సు ఆదివారం తిరుపతిలో భారత ప్రజాతంత్ర యువజన సమాఖ్య (డివైఎఫ్ఐ) శ్రీవిద్య ఐఏఎస్ అకాడమీ సంయుక్తంగా సదస్సు నిర్వహించడం జరిగింది. ఈసదస్సులో పోటీ పరీక్ష నిపుణులు కృష్ణ గుంటూరు జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ కెఎస్.లక్ష్మణరావు, డివైఎఫ్ఐ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎస్.జయచంద్ర, బాబు డైరెక్టర్ సిద్ధయ్య హాజరైనారు. ఆంధ్రుల చరిత్ర అనే పుస్తకాన్ని విడుదల చేశారు. ఈసందర్భంగా ఎమ్మెల్సీ లక్ష్మణరావు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం గత కొన్ని రోజుల నుంచి నోటిఫికేషన్ ఇవ్వకుండా అభ్యర్థులను ఇబ్బందులు గురిచేస్తుందని అన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా 1500 పోస్టులు ఖాళీగా ఉన్నాయని అన్నారు. దాదాపు 5లక్షల మంది పైచిలుకు నోటిఫికేషన్ కోసం ఆశగా ఎదురుచూస్తున్నారు. కానీ ప్రభుత్వం నుంచి ఎలాంటి స్పందన లేకపోవడం బాధాకరమని అన్నారు. పోటీపరీక్షలకు ఎలా ప్రిపేర్ కావాలి అనే అంశాన్ని అభ్యర్థులకు బోధించడం జరిగింది. అనంతరం అభ్యర్థులందరికీ ఉచితంగా మెటీరియల్ పంపిణీ చేయడం జరిగింది. కార్యక్రమంలో విశ్వనాథ్, అజయ్ కుమార్, వినోద్ అభ్యర్థులు పాల్గొన్నారు.



బుక్‌లెట్‌ను ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్సీ లక్ష్మణరావు

దేశ చరిత్రను

శాస్త్రీయ దృక్పథంతో అర్థం చేసుకోవాలి

కొప్పర్తి వెంకట రమణమూర్తి



సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్సీ లక్ష్మణరావు

ప్రజాశక్తి- తిరుపతిటౌన్: దేశ చరిత్రను మాతృత్వభావనతో విద్వేష ఆలోచనతో అవగాహన చేసుకోవడం సరికాదని, శాస్త్రీయ దక్పథంతో అర్థం చేసుకోవాలని ప్రముఖ చరిత్రకారులు డాక్టర్ కొప్పర్తి వెంకట రమణమూర్తి తెలిపారు. ఉపాధ్యాయ సంఘనాయకుడు, అమరజీవి దాచూరి రామిరెడ్డి 7వ స్మారక ఉపన్యాసం యుటిఎఫ్ ఆధ్వర్యంలో ఎస్వి మెడికల్ కాలేజీ, భువన విజయం ఆడిటోరియంలో జరిగినది. ఈసభకు యుటిఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు ఎన్.వెంకటేశ్వర్లు అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా భారత దేశచరిత్ర - లౌకిక దక్పథం అనే విషయంపై కొప్పర్తి మాట్లాడారు. మతాన్ని రాజకీయ ప్రయోజనం కోసం వాడాలని చూసే మతతత్వ భావనను ఈదేశ ప్రజలు వ్యతిరేకించాలని తెలిపారు. మతతత్వాన్ని వ్యతిరేకించే వారిని మతాన్ని వ్యతిరేకించే వారిగా చిత్రీకరించే తప్పుడు ప్రచారాన్ని అర్థం చేసుకోవాలని కోరారు. మధ్య యుగాల చరిత్ర విధ్వంస చరిత్ర కాదని, దేశ సాంస్కతిక సమైక్యత జరిగిన కాలమని సోదాహణంగా వివరించారు. హస్తకళా నైపుణ్యం అభివద్ధి చెందిన కాలాన్ని విధ్వంసం కాలం అని ఎలా అనగలమని ప్రశ్నించారు. బ్రిటిష్‌వారు తప్ప మరెవరు విదేశీయులు దేశంలో లేరని శాస్త్రీయ చరిత్ర ఆధారాలతో సహా నిరూపించబడిందని తెలిపారు. వాస్తవ చరిత్రను ఉపాధ్యాయులు అధ్యయనం చేయాలని వైవిధ్యం ఉన్న సమాజంలో ఒకేరకంగా ఉండాలని కోరడం సరికాదని, వాస్తవాలు పవిత్రమైనవని వాటిని కాపాడుకోవాలని కోరారు. మాజీ ఎమ్మెల్సీ విఠపు బాలసుబ్రమణ్యం మాట్లాడుతూ ఉపాధ్యాయ ఉద్యమాన్ని, సంఘాన్ని నిర్మించిన మహోన్నత వ్యక్తి దాచూరి రామిరెడ్డి అని తెలిపారు. ఉపాధ్యాయుల సంక్షేమం కోసం ప్రభుత్వ విద్యారంగ వికాసం కోసం తన జీవితాన్ని మొత్తం త్యాగం చేసిన రామిరెడ్డిని ఆదర్శంగా తీసుకోవాలని కోరారు. రామిరెడ్డి ముందుచూపు ఉన్న దార్శినికుడని తెలిపారు. ఉపాధ్యాయ సమస్యల పోరాటంతో పాటు, బాధ్యతల విషయంలో నిక్కచ్చిగా ఉండే వారిని తెలిపారు. ఎమ్మెల్సీ కెఎస్.లక్ష్మణ్ రావు మాట్లాడుతూ ఎన్‌సిఇఆర్‌టి ముద్రించిన పుస్తకాలలో మౌలానా అబ్దుల్ కలాం ఆజాద్ చరిత్రను, జమ్మూ కాశ్మీర్‌లో ఉన్న 370 ఆర్టికల్ అంశాల చరిత్ర పాఠ్యాంశాన్ని, మహాత్మా గాంధీ హత్య అంశాన్ని తొలగించడం వాస్తవ చరిత్రను పక్కన పడేయడమేనని విమర్శించారు. గాంధీని హత్య చేసిన గాడ్సే పాఠ్యాంశాన్ని గుజరాత్ అల్లర్లలో చనిపోయిన వారి గురించిన చరిత్రను తొలగించడం ద్వారా సైన్స్‌పై దాడి చేసే భావజాలంను ముందుకు తీసుకురావడానికి చేసే ప్రయత్నం అని విమర్శించారు. వాస్తవచరిత్రను విద్యార్థులకు బోధించాల్సిన బాధ్యత ఉపాధ్యాయులు తీసుకోవాలని కోరారు. కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కెఎస్ఎస్.ప్రసాద్, రాష్ట్ర గౌరవాధ్యక్షులు కొమ్మోజు శ్రీనివాసరావు, సహాధ్యక్షులు ఏఎన్.కుసుమ కుమారి, రాష్ట్ర కార్యదర్శులు ఎస్ఎస్.నాయుడు, టి.రఘుపతి రెడ్డి, ఎన్.నవకోటేశ్వర రావు, రాష్ట్ర కార్యదర్శి సభ్యులు బి.శ్రీదేవి, చిత్తూరు, తిరుపతి, నెల్లూరు జిల్లాల అధ్యక్ష,ప్రధాన కార్యదర్శులు రాజశేఖర్, ముత్యాల రెడ్డి, సోమశేఖర్ నాయుడు, జివి.రమణ, వివి.శేషులు, చలపతి శర్మ, హరిప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.



గంగమ్మకు సారె ఇవ్వడం నా అదృష్టం

మంత్రి ఆర్‌కే రోజా


గంగమ్మకు సారె తీసుకొస్తున్న మంత్రి రోజా దంపతులు

ప్రజాశక్తి- తిరుపతి టౌన్ : రాష్ట్ర మంత్రి ఆర్‌కె.రోజా, సెల్వమణి దంపతులు తమ కుటుంబసభ్యులతో కలిసి, ఊరేగింపుగా విచ్చేసి గంగమ్మ తల్లికి సారె సమర్పించారు. తిరుపతి శ్రీతాతయ్య గుంట గంగమ్మ జాతర సందర్భంగా ఆదివారం ఉదయం అమ్మవారికి సారె సమర్పించి తమ భక్తిప్రపత్తులు చాటుకున్నారు. తిరుపతి ఎమ్మెల్యే భూమన కరుణాకర రెడ్డి ఆధ్వర్యంలో అర్చకులు వారికి పూర్ణకుంభ స్వాగతం పలికి, అమ్మవారి దర్శన ఏర్పాట్లు చేపట్టారు. అమ్మవారి తీర్థప్రసాదాలను అందజేశారు. మీడియాతో మంత్రి రోజా మాట్లాడుతూ గంగమ్మ తల్లికి మా కుటుంబ సభ్యులతో కలసి సారె సమర్పించడాన్ని అదష్టంగా భావిస్తున్నానని అన్నారు. ఇక్కడే పుట్టి ఇక్కడే పెరిగిన నేను, తిరుపతి గంగమ్మ తల్లిని స్కూల్‌డేస్ నుంచి దర్శించుకుంటూనే ఉన్నానని అన్నారు. అప్పటికీ ఇప్పటికీ ఆలయం ఎంతో అభివద్ధి చెందిందని, ముఖ్యంగా మా గురువుగారైన భూమన కరుణాకర రెడ్డి బ్రహ్మాండంగా అభివద్ధి చేశారని కొనియాడారు. ప్రతిరోజూ పెద్ద సంఖ్యలో అమ్మవారిని దర్శించుకుని, అమ్మవారి మొక్కులు తీర్చుకుని, వారిజీతాల్లో సంతోషాన్ని నింపుకునేలా ఆలయాన్ని తీర్చిదిద్దారని అన్నారు. తిరుపతి శ్రీతాతయ్యగుంట గంగమ్మ జాతరను రాష్ట్ర పండుగగా ప్రకటించిన రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డికి ప్రత్యేక కతజ్ఞతలు తెలియజేస్తున్నానని అన్నారు. కార్యక్రమాల్లో నగర మేయర్ శిరీష, డిప్యూటీ మేయర్ భూమన అభినయ్, ఆలయ కమిటీ చైర్మన్ కట్టా గోపీ యాదవ్, ఈవో మునికష్ణ పాల్గొన్నారు.

జిల్లా జూడో జట్టు ఎంపిక



ప్రజాశక్తి- తిరుపతి సిటీ: అనంతపురం జిల్లా కళ్యాణదుర్గంలో ఈనెల 18,19 తేదీలలో జరిగే ఎస్‌జిఎఫ్ అండర్-19 రాష్ట్రస్థాయి జూడో చాంఫియన్ షిప్‌లో పాల్గొనేందుకు ఉమ్మడి చిత్తూరు జిల్లా జట్టును ఎంపిక చేసినట్లు జిల్లా జూడో సంఘం కార్యదర్శి చీనేపల్లి కిరణ్‌కుమార్ తెలిపారు. స్థానిక శ్రీనివాస స్పోర్ట్స్ కాంప్లెక్స్‌లో ఎస్‌జిఎఫ్ అండర్-19 జిల్లా కార్యదర్శి జయరామయ్య, డిఎస్‌డిఓ సయ్యద్ సమక్షంలో జరిగిన ఎంపిక సందర్భంగా ఆయన మాట్లాడారు. బాలికల విభాగంలో భవిత, లలిత, రాగ దీపిక, లతాశ్రీ, అర్చన, ఝాన్సీ, యశ్వంత్, బాలుర విభాగంలో రాజేష్, సాయితేజ, మునీశ్వర్, హాతి, రాంచరణ్ ఉదయ్ కుమార్, శివసాయి, రాం బాలాజీలను ఎంపిక చేశామన్నారు. వీరు త్వరలో జరుగబోవు రాష్ట్రస్థాయి పోటీలలో జిల్లా తరుపున పాల్గొంటారని తెలిపారు. ఎంపికైన క్రీడాకారులను బాలబాలికల జిల్లా జూడో సంఘం అధ్యక్షులు రాజేష్, ఉపాధ్యక్షులు భానుప్రకాష్‌రెడ్డి, డాక్లర్స్ గ్రూప్ అధినేత దివాకర్‌రెడ్డిలు అభినందించారు. ఈ కార్యక్రమంలో జూడో కోచ్ గోపి, పిడి చంద్రశేఖర్ రాజులు, క్రీడాకారులు పాల్గొన్నారు.

లక్ష్మీ నరసింహ ఆలయంలో మహాసంప్రోక్షణ

ప్రజాశక్తి- తిరుపతి సిటీ: కపిలతీర్థంలోని లక్ష్మీనరసింహ ఆలయ మహాసంప్రోక్షణను ఆదివారం వేడుకగా నిర్వహించారు. ఇందులో భాగంగా యాగశాల వైదిక కార్యక్రమాలు, పూర్ణాహుతి, కుంభ ప్రదక్షిణ చేశారు. అనంతరం భక్తులకు దర్శనం కల్పించారు. ఈ కార్యక్రమంలో టిటిడి బోర్డు సభ్యులు పోకల అశోక్‌కుమార్ దంపతులు, తిరుమల శ్రీవారి ఆలయ ప్రధానార్చకులు వేణుగోపాల దీక్షితులు, సూర్యకుమార, డిప్యూటీ ఈవో దేవేంద్రబాబు, పార్థసారధి, భూపతి, రవికుమార్ ఆలయ అధికారులు పాల్గొన్నారు.

అట్టహాసంగా క్రికెట్ పోటీలు ఆరంభం..!



ప్రజాశక్తి- తిరుపతి అర్బన్: తిరుపతి రూరల్ మండలం తుమ్మలగుంట వేదికగా వైఎస్ఆర్ గ్రామీణ క్రికెట్ టోర్నమెంట్ (చంద్రగిరి ఐపీఎల్)ను టీటీడీ ఛైర్మన్ వైవీ సుబ్బారెడ్డి ఆదివారం ప్రారంభించారు. చంద్రగిరి ఎమ్మెల్యే అభ్యర్థి చెవిరెడ్డి మోహిత్ రెడ్డి ఆధ్వర్యంలో జరిగే టోర్నమెంట్ విజయవంతం కావాలని కోరారు. ముందుగా క్రికెట్ టోర్నమెంట్‌లో విజేతలకు బహుకరించనున్న ట్రోఫీలు, మెడల్స్ గ్యాలరీని ప్రారంభించారు. అనంతరం క్రీడా మైదానంలోకి చేరుకుని క్రీడాకారులను పరిచయం చేసుకున్న తర్వాత కొంత సమయం జిల్లా కలెక్టర్, టీటీడీ ఛైర్మన్‌లు మ్యాచ్‌ను అడుతూ ఆటలను ఆరంభించారు. చంద్రగిరి యువత మొత్తం చెవిరెడ్డి కుటుంబం వెంటే నడుస్తోందని చెప్పడానికి వెయ్యి జట్లు, 15000 మంది క్రీడాకారులతో జరుగుతున్న టోర్నమెంట్ నిదర్శనమని టీటీడీ ఛైర్మన్ వైవీ.సుబ్బారెడ్డి అన్నారు. క్రీడాకారులను ఉద్దేశించి ప్రసంగించిన ఆయన చంద్రగిరి నియోజకవర్గ ప్రజలను తన కుటుంబ సభ్యులుగా భావించే చెవిరెడ్డి కుటుంబం పట్ల ప్రజలు విధేయతను చూపుతున్నారన్నారు. క్రికెట్ టోర్నమెంట్ నిర్వహణకు చెవిరెడ్డి మోహిత్ రెడ్డి పిలుపునిచ్చిన పది రోజుల్లో వెయ్యి జట్లు పోటీకి సిద్ధం కావడం చూస్తుంటే ప్రజల్లో ఆ కుటుంబానికి ఉన్న ఆదరణ ఎలాంటిదో అర్థం చేసుకోవచ్చున్నారు. అసాధ్యాలను సుసాధ్యం చేయగల సత్తా ఒక్క చెవిరెడ్డికి మాత్రమే ఉందని, అందుకే ఆయన ఎంత పెద్ద కార్యక్రమాన్ని అయినా అలవోకగా విజయవంతం చేయగలరన్నారు. అంతకు ముందు జిల్లా కలెక్టర్ వెంకట రమణారెడ్డి మాట్లాడుతూ పండుగలు, పర్వదినాలు, కష్టాలు, విపత్తులు ఇలా సందర్భం ఏదైనా సరే నేనున్నాను అన్న భరోసా కల్పించే చెవిరెడ్డి వంటి నాయకుడు ఎమ్మెల్యేగా దొరకడం అదష్టంగా భావించాలన్నారు. అనంతరం జాయింట్ కలెక్టర్ బాలాజీ, తుడా వీసీ హరిక్రిష్ణ, కార్యదర్శి లక్ష్మీలతో పాటు పలువురు ప్రజాప్రతినిధులు, అధికారులు హాజరయ్యారు.



తొలిరోజు పోటీల్లో తలపడిన నాలుగు జట్లు...

క్రికెట్ టోర్నమెంట్ తొలిరోజు పోటీల్లో నాలుగు జట్లు తలపడగా రెండు జట్లు విజేతగా నిలిచాయి. మొదటగా పాకాల మండలం దామలచెరువు, బందార్లపల్లి జట్లు పోటీలో నిలవగా దామలచెరువు జట్టు బ్యాటింగ్ ఎంచుకుని పది ఓవర్లలో 39 పరుగులు చేసింది. ఆ తర్వాత బ్యాటింగ్ తీసుకున్న బందార్లపల్లి జట్టు వికెట్ నష్టపోకుండా 40పరుగులతో అజేయంగా నిలిచింది. అలాగే మంగళం జట్టు మరియు సప్తగిరికాలనీ జట్టు బరిలోకి దిగాయి. ఆ రెండు జట్లు మధ్య జరిగిన ఉత్కంఠ భరిత పోరులో సప్తగిరికాలనీ పంచాయతీ జట్టు ఒక వికెట్ కోల్పోయి 22 పరుగులుతో విజేతగా నిలిచింది.

తిరుమలలో ఉరి వేసుకుని

గుర్తు తెలియని వ్యక్తి ఆత్మహత్య



ప్రజాశక్తి- తిరుమల: తిరుమలలో ఉరివేసుకొని గుర్తు తెలియని వ్యక్తి ఆత్మహత్య చేసుకున్న సంఘటన ఆదివారం చోటు చేసుకుంది. తిరుమల పోలీసులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. తిరుమల నుంచి తిరుపతికి వెళ్ళే రోడ్డు మార్గంలో జిఎన్‌సి అటవీ ప్రాంతానికి అతి సమీపాన మతుడు తాడు సహాయంతో చెట్టుకు కట్టుకొని ఉరివేసుకొని మరణించారు. వాహనచోదకుల ద్వారా సమాచారం అందుకున్న విజిలెన్స్ అధికారులు సంఘటనా స్థలానికి చేరుకుని మతదేహాన్ని తిరుమల ఆశ్విని ఆస్పత్రికి తరలించారు. మతదేహం వద్ద ఎలాంటి చిరునామా లేకపోవడంతో తిరుమల పోలీసులు కేసు నమోదుచేసి విచారణ చేపట్టారు.

ఘాట్ రోడ్డులో ప్రమాదం.. ఇద్దరు మహిళలు మృతి



ప్రజాశక్తి- తిరుమల: తిరుమలలో మొదటిఘాట్ రోడ్డులో జరిగిన ప్రమాదం ఇద్దరి కుటుంబాల్లో విషాదం నెలకొల్పింది. అనంతపురం జిల్లా రాయదుర్గంకు చెందిన భక్తులు శ్రీవారి దర్శనం ముగించుకొని తిరుగు ప్రయాణం అయ్యారు. తిరుమల నుంచి తిరుపతికి వెళ్ళే రోడ్డు మార్గంలో 24వ మలుపు వద్ద సుమో వాహనం టైర్ పంక్చర్ అవ్వడంతో వాహహాన్ని భక్తులు రోడ్డుకు పక్కన పెట్టుకున్నారు. అందులో ఉన్న రేణుకమ్మ (24)అనే మహిళ 24వ మలుపు వద్ద డివైడరుకు ఉన్న ఆంజనేయస్వామి విగ్రహానికి పూజలు నిర్వహిస్తుండగా వెనుక నుంచి వస్తోన్న తుపాన్ వాహానానికి బ్రేకులు పడకపోవడంతో రేణుకమ్మను డీకొట్టి బోల్తాపడింది. ఈప్రమాదంలో రాయదుర్గంకు చెందిన రేణుకమ్మ అక్కడక్కడే మతిచెందగా తుపాన్ వాహనంలోని మెదక్‌కు చెందిన పార్వతమ్మ కూడా మతిచెందింది. ఈ ప్రమాదంలో తుపాన్ వాహనంలో పలువురికి గాయాలు కావడంతో ఘాట్ రోడ్డు సిబ్బంది అంబులెన్స్ ద్వారా తిరుపతికి రుయా ఆస్పత్రికి తరలించారు.

ఘనంగా 'చిల్లీస్' వార్షికోత్సవం

కార్మికులకు, దివ్యాంగులకు నిత్యావసర సరుకులు వితరణ




ప్రజాశక్తి- తిరుపతి సిటీ: తిరుపతిలోని ప్రముఖ 'చిల్లీస్' రెస్టారెంట్ 14వ వార్షికోత్సవాన్ని ఆదివారం ఘనంగా నిర్వహించారు. స్థానిక ఎయిర్ బైపాస్ రోడ్డులోని టివిఎస్ షోరూమ్ సమీపంలోని చిల్లీస్ రెస్టారెంట్‌లో జరిగిన కార్యక్రమానికి తిరుపతి కార్పొరేషన్ కమిషనర్ హరిత దంపతులు ముఖ్యఅతిథులుగా హాజరయ్యారు. ఈసందర్భంగా కమిషనర్ హరిత మాట్లాడుతూ చిల్లీస్ రెస్టారెంట్ శుచికి, రుచికి పేరు గడించిందన్నారు. నాణ్యతలో ఎలాంటి రాజీ లేకుండా వినియోగదారులకు పౌష్టికారమైన మాంసహారం, శాఖహారం ఆహార పదార్థాలు అందిస్తూ అందరి మన్నలను పొందిందన్నారు. సేవామార్గంలో కూడా తనకంటే ప్రత్యేక స్థానాన్ని సంపాదించుకుందని, ఈ సంస్థ వార్షికోత్సవం సందర్భంగా నిత్యం నగరాన్ని పరిశుభ్రంగా ఉంచేందుకు కృషిచేస్తున్న పారిశుద్ధ కార్మికులకు సుమారు 50మందికి నెలకు సరిపడే నిత్యావసర సరుకులు వితరణగా ఇవ్వడం అభినందనీయమన్నారు. వీరితో పాటు సుమారు 6 మంది వికలాంగ కుటుంబాలకు ఆరు నెలలకు సరిపడే నిత్యావసర సరుకులను అందించారన్నారు. వ్యాపార రంగంలో ఉంటునూ తనకు వచ్చిన ఆదాయంలో కొంత బాగంగా సేవాకార్యక్రమాలకు వినియోగిస్తున్న చిల్లీస్ రెస్టారెంట్ అధినేత వైకుంఠం వీరాంజనేయులు (అంజి)ని అభినందించారు. చిల్లీస్ అధినేత అంజీ మాట్లాడుతూ ఇప్పటికే నగరంలో వేసవి సందర్భంగా పాదచారులకు, వాహనదారుల దాహార్తిని తీర్చేందుకు మూడు చోట్ల ప్రత్యేకం సెల్టర్లు నెలకొల్పి, చల్లని మంచీనీటిని అందించేందుకు 24 గంటల పాటు ఒక మనిషిని కూడా అక్కడ ఏర్పాటు చేశామన్నారు. తిరుపతి గంగజాతరను పురస్కరించుకుని పాదచారులకు ఈ చలివేంద్రాల ద్వారా ప్రతిరోజు పౌష్టికాహారంతో కూడిన రుచికరమైన అంబలిని పంపిణీ చేస్తున్నామన్నారు. సమాజానికి తమ వంతు సహకారం అందించాలనే ఉద్దేశంతో తరుచూ సేవా కార్యాక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. అనంతరం కేక్ కట్ చేసి, అందరికి పంచిపెట్టారు. ఈసందర్భంగా 500మందికి ఉదయం అల్పాహారం ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో చిల్లీస్ రెస్టారెంట్ సిబ్బంది, శ్రేయోభిలాషులు, మిత్రలు పాల్గొన్నారు.



'శ్రీమారుతి'లో

అరుదైన ఊపిరితిత్తుల శస్త్రచికిత్స



ప్రజాశక్తి- తిరుపతిసిటీ: తిరుపతిలోని శ్రీమారుతి హాస్పిటల్‌లో రాయలసీమలోనే అరుదైన ఊపిరితిత్తుల శస్త్రచికిత్స నిర్వహించినట్లు ఆ ఆసుపత్రి మేనేజింగ్ డైరెక్టరు డాక్టరు మారుతికృష్ణ తెలిపారు. స్థానిక రిలయన్స్ మార్టు సమీపంలోని శ్రీమారుతి ఆసుపత్రిలో ప్రముఖ అడ్వాన్స్ ఇంటర్వెన్షనల్ ఫల్మనాలజిస్ట్ డాక్టరు నరసింహతో కలిసి ఆదివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ 47 సంవత్సరాల వయస్సుగల ఓ మహిళా ఊపిరితిత్తులకు వెళ్లే శ్వాసనాళం పూర్తిగా మూసుకుపోయి, ఊపిరి ఆడని పరిస్థితుల్లో, తీవ్ర ఇబ్బంది పడుతూ ఇటీవల చెన్నయ్‌లోని ఓ ఆసుపత్రిని సంప్రదించిందని తెలిపారు. అక్కడ వైద్యులు ఆమెను పరీక్షించి ఆపరేషన్ చేయాలని, అందుకు లక్షల్లో ఖర్చు అవుతుందని చెప్పడంతో ఆ స్తోమత లేని రోగి బంధువులు అమెను అక్కడ నుంచి తిరుపతిలోని శ్రీమారుతి ఆసుపత్రికి తీసుకొచ్చారన్నారు. ఇక్కడ వైద్యులు ఎక్సరే, సిటి స్కాన్ చేసిమా మహిళాకు ఎడమపక్క ఊపిరితిత్తి మార్గం పూర్తిగా మూసుకుపోయిందని నిర్ధారించారు. అనంతరం బ్రోన్‌స్కోపీ చేసి మూసుకుపోయిన శ్వాసనాళాన్ని బెలూన్ డిల్టాటేషన్ అనే నూతన విధానంతో ఓపెన్ చేశామన్నారు. శస్త్రచికిత్స అనంతరం రోగి పూర్తిస్థాయిలో కోలుకుని డిశ్చార్జి అయిందని తెలిపారు. అరుదైన ఇంటర్నేషనల్ ఫల్మనాలజీ ప్రొసీజర్స్‌ను పూర్తి స్థాయిలో రాయలసీమలోనే అత్యాధునికమైన ఎక్యుప్మేంట్‌తో, అతి తక్కువ ఖర్చుతో శస్త్రచికిత్స చేశామన్నారు. తమ ఆసుపత్రిలో 24గంటలు అన్ని రకాల గుండె వైద్యసేవలు, ఆర్థో, పాలిట్రామా, క్రిటికల్ కేర్, మెడికల్, సర్జికల్ ఎమర్జెన్సీలు చెన్నయ్, బెంగుళూరు లాంటి నగరాలకు దీటుగా అంతర్జాతీయ స్థాయి అత్యవసర వైద్యసేవలు, అనుభవజ్ఞులైన వైద్యులతో సామాన్యులకు అందిస్తున్నామని తెలిపారు. దీన్ని రోగులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

సైనిక్, నవోదయ ప్రవేశ పరీక్షల శిక్షణకు అగ్రగామి 'విశ్వం'

ప్రజాశక్తి-క్యాంపస్: తిరుపతిలోని స్థానిక వరదరాజనగర్ లోని విశ్వం స్కూల్‌లో ఆదివారం నిర్వహించిన అవగాహన సదస్సుకు విశేష స్పందన లభించింది. కార్యక్రమంలో విశ్వం విద్యా సంస్థల అధినేత, కోచింగ్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా రాష్ట్ర ఉపాధ్యక్షులు డా॥యన్.విశ్వనాథరెడ్డి మాట్లాడుతూ సైనిక్, నవోదయ, మిలిటరీ స్కూల్స్ నాణ్యమైన విద్య, వ్యక్తిత్వ సుసంపన్నతకు బెంచ్‌మార్క్ అని, సైనిక్ స్కూల్స్ మన దేశంలోని అత్యుత్తమ సైనిక అధికారులను తయారు చేయడమే కాకుండా, సివిల్ సర్వీసెస్, మెడిసిన్, ఇంజినీరింగ్, మర్చంట్ నేవీ, ఎంటర్‌ప్రెన్యూర్‌షిప్ ఇతర రంగాలలో గణనీయమైన విజయాన్ని సాధించడానికి ఉపయోగపడుతాయని తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత 33 సంవత్సరాలుగా తిరుపతి విశ్వం విద్యా సంస్థలలో విద్యార్థులకు సైనిక్, నవోదయ, మిలిటరీ స్కూల్స్ ఎంట్రన్స్ టెస్ట్‌లకు ప్రత్యేక శిక్షణ ఇస్తూ జాతీయ, రాష్ట్ర స్థాయిలో ప్రథమ ర్యాంకులను సాధిస్తూ విద్యార్థుల భవితకు బంగారు బాటలు వేస్తూ విద్యే ప్రథమ ధ్యేయంగా బోధిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో విశ్వం విద్యా సంస్థల అకడమిక్ డైరెక్టర్ యన్.విశ్వచందన్ రెడ్డి, కరస్పాండెంట్ తులసి విశ్వనాథరెడ్డి, ఉపాధ్యాయులు, విద్యార్థుల తలిదండ్రులు పాల్గొన్నారు. పోటీ పరీక్షలకు సంబంధించి మరిన్ని వివరాల కొరకు 93999 76999 / 86888 88802 ఫోన్ నంబర్లను సంప్రదించాలని తెలిపారు.

జూన్‌లో తిరుపతి నుంచి పవన్ వారాహియాత్ర



ప్రజాశక్తి-తిరుపతి(మంగళం): జనసేన అధినేత పవన్ కళ్యాణ్ జూన్‌లో తిరుపతి నుంచి వారాహియాత్రను ప్రారంభించనున్నారని జనసేన పార్టీ తిరుపతి అసెంబ్లీ ఇంచార్జి కిరణ్ రాయల్ తెలిపారు. ఆదివారం తిరుపతి ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ పవన్ కళ్యాణ్ ఏ నిర్ణయం తీసుకున్న దానికి జన సైనికులుగా కట్టుబడి ఉంటామన్నారు. ముఖ్యమంత్రి పదవి కన్నా పవన్ కళ్యాణ్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర భవిష్యత్తు కోసం పనిచేస్తానని ఇప్పటికే ప్రకటించారన్నారు. 2024 ఎన్నికల్లో జనసేన, టిడిపి, బిజెపి పొత్తులతో కలిసి ఎన్నికలలో పోటీ చేయనున్నట్లు ప్రకటించారు. కర్ణాటక ఫలితాలను చూసైనా రాష్ట్ర బీజేపీ శ్రేణులు మేల్కొవాలన్నారు. ఈసారి సత్తెనపల్లిలో అంబటి రాంబాబుకి సీటు ఇచ్చినా గెలవరని జోష్యం చెప్పారు. పోలవరం ప్రాజెక్టు ఇప్పటివరకు కనీసం పరిశీలించిన వ్యక్తి పవన్ కళ్యాణ్ ను విమర్శించడం హాస్యాస్పదమన్నారు. రోజా, అంబటిలకు భవిష్యత్తులో ఆర్జీవీ సినిమాలో గతి అని అన్నారు. తన క్రేజ్ ను పెంచుకోవడానికి పవన్ కళ్యాణ్ పై విమర్శలు చేస్తే ఊరుకోమని రాంగోపాల్ వర్మకు చురకలు అంటించారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ తిరుపతి పట్టణ అధ్యక్షులు రాజారెడ్డి, ఉపాధ్యక్షులు బాబ్జి, మునుస్వామి, హేమంత్, రాజేష్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

క్రికెట్ కిట్లు పంపిణీ



ప్రజాశక్తి -తొట్టంబేడు: జాతీయ వినియోగదారుల హక్కుల కమిషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కలవగుంట భరత్ రెడ్డి ఆధ్వర్యంలో ఆదివారం తొట్టంబేడు మండలం శేషమనాయుడుకండ్రిగ గిరిజనకాలనీకి చెందిన యువతకు క్రికెట్ కిట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కలవగుంట భరత్ రెడ్డి మాట్లాడుతూ యువతను క్రీడల్లో ప్రోత్సహించాలనే ఉద్దేశంతో తాను ఈ క్రికెట్ కిట్లు అందజేస్తున్నట్లు చెప్పారు. యువత వేసవి విరామ సమయాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో భరత్ రెడ్డి యువసేన సభ్యులు పాల్గొన్నారు.

భక్తిశ్రద్ధలతో గంగమ్మ భక్తి చైతన్య యాత్ర




ప్రజాశక్తి- తిరుపతి టౌన్: గంగమ్మ భక్తి చైతన్యయాత్ర ఊహలకు అందనిస్థాయిలో తిరుపతి పట్టణ ప్రజలందరూ భక్తిశ్రద్ధలతో గంగమ్మ భక్తి చైతన్యయాత్రలో భాగస్వామి అయ్యారని స్థానిక ఎమ్మెల్యే భూమన కరుణాకర్‌రెడ్డి పేర్కొన్నారు. గంగమ్మ జాతరలో భాగంగా ఐదవ రోజు ఆదివారం సాయంత్రం తొలి గడప అనంత వీధి నుంచి ప్రారంభమైన గంగమ్మ భక్తి చైతన్యయాత్రలో స్థానిక ఎమ్మెల్యే పిలుపుతో పరసాలవీధి, రామచంద్ర పుష్కరిణి, మహతి ఆడిటోరియం, ఎస్పీ కార్యాలయం, కృష్ణాపురం ఠాణా, గాంధీ రోడ్డు, బండ్ల వీధి ద్వారా శ్రీతాతయ్య గుంట గంగమ్మ ఆలయంకు చేరుకుంది. భక్తి చైతన్యలో రాష్టంలోనే వివిధ జిల్లాలకు చెందిన వివిధ రకాల కళాకారులుదారి పొడవునా జానపద శైలిలో సాగే అమ్మ వారి భక్తికీర్తనలతో, డప్పు వాయిద్యాల నడుమ భక్తులు లయబద్ధంగా చిందేస్తూ పులకించి పోయారు. గంగమ్మ నామ స్మరణతో పట్టణం మారుమోగింది. నవదుర్గలు, కాంతారా, తప్పెటగుళ్లు, డప్పులు, తీన్‌మార్, కీలు గుర్రాలు, కొమ్ము కొయ్య, దింసా, పగటి వేషగాళ్లు, పులివేషాలు, గరగల్లు, బోనాల, గిరిజన నత్యం వంటి కళాప్రదర్శలు నడుమ ఊరేగింపుగా భక్తి చైతన్యయాత్ర గంగమ్మ ఆలయం చేరుకుంది. అనంతరం ఆలయం వద్ద ఎమ్మెల్యే మీడియాతో మాట్లాడుతూ 5వ రోజు నిర్వహించిన గంగమ్మ భక్తి చైతన్యయాత్ర ఊహలకు అందనిస్థాయిలో పట్టణ ప్రజలకు భాగస్వాములు అయ్యారని తెలిపారు. గంగమ్మ జాతరంటే ఇలాగా ఉంటుందని అనిపించేలా భక్తి చైతన్యయాత్ర సాగిందని తెలిపారు. గంగమ్మ తల్లికి ఇష్టమైన వేషాలు వేసుకొని గంగమ్మను తప్తి పరచడంతోపాటు ఈరోజు నిర్వహించిన భక్తి చైతన్యయాత్ర విజయవంతంగా ముగిసిందని తెలిపారు. కార్యక్రమంలో ఎమ్మెల్సీ సిపాయి సుబ్రహ్మణ్యం, మున్సిపల్ కమిషనర్ హరిత, నగర మేయర్ డాక్టర్ శిరీష, డిప్యూటీ మేయర్ ముద్రనారాయణ ఆలయ ధర్మకర్త మండలి ఛైర్మన్ కట్టా గోపి యాదవ్, ఈవో ముని ధర్మకర్త మండలి సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.

గూడూరులో జాబ్ మేళా

ప్రజాశక్తి, గూడూరు రూరల్: గూడూరులోని ఐటిఐ ప్రభుత్వ కళాశాలలో ఈనెల 17న మినీ జాబ్ మేళాను నిర్వహించనున్నట్లు ఆ కళాశాల ప్రిన్సిపల్ శ్రీరాములు, జిల్లా నైపుణ్య అభివద్ధి సంస్థ అధికారి శ్యామ్ మోహన్ ఓ ప్రకటనలో తెలిపారు. ఐదో తరగతి, పదో తరగతి, ఇంటర్, డిప్లమా, ఐటిఐ, డిగ్రీ, ఇంజినీరింగ్ పాసైన యువత జాబ్ మేళాలో పాల్గొనవచ్చని పేర్కొన్నారు.

సదా సర్వదా.. 'అమ్మ'కు సాహో..!





ప్రజాశక్తి-శ్రీకాళహస్తి: ఉషోదయ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆదివారం మాతృ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఇందులో భాగంగా మొదట ఉషోదయ ఫౌండేషన్ అధ్యక్షురాలు చక్రాల ఉష ఆధ్వర్యంలో ఊరందూరులో మాజీ మంత్రి బొజ్జల గోపాలకృష్ణారెడ్డి సతీమణి బొజ్జల బృందమ్మను ఘనంగా సత్కరించి ఆమె ఆశీస్సులు తీసుకున్నారు. అనంతరం శ్రీకాళహస్తి పట్టణ శివారులోని భరద్వాజ తీర్థంలోని వద్ధుల ఆశ్రమంలో ఉన్న వారికి చీరలు, పండ్లు, బిస్కెట్ ప్యాకెట్లు అందించి వారి ఆశీస్సులు తీసుకున్నారు. అక్కడ నుంచి తొట్టంబేడు మండలం శివనాథపురంలో ఉన్న అమ్మ ఆశ్రమంలో ఆశ్రమం నిర్వాహకులు భూలక్ష్మి, సరస్వతమ్మ, సరోజమ్మను ఘనంగా సత్కరించారు. అమ్మ ఆశ్రమంలో ఉంటున్న అమ్మలకు చీరలు, పండ్లు, బిస్కెట్లు అందజేసి వారి ఆశీస్సులు తీసుకున్నారు. ఈ సందర్భంగా చక్రాల ఉష మాట్లాడుతూ అమతం ఆయుష్షు పోస్తుందో లేదో తెలియదు గాని అమ్మమాత్రం, తన ఆయుష్షును సైతం బిడ్డకే అందిస్తుందన్నారు. నిండు నూరేళ్లు ఆరోగ్యంగా జీవించాలని కోరుకుంటుందన్నారు. నవ మాసాలు కడుపులో కదలాడే తన బిడ్డను కంటిపాపలా చూసుకుంటుందన్నారు. ప్రసవ సమయంలో నరకాన్ని అనుభవిస్తూనే తన బిడ్డ క్షేమం కోసం పరితపిస్తుందన్నారు. జీవితాంతం తమ పిల్లలే లోకంగా జీవించే తల్లి రుణం తీర్చుకోవడం కష్టమే అన్నారు. మాతదినోత్సవం రోజున ఆ త్యాగమూర్తిని సంతోషపెట్టే బాధ్యత మన చేతుల్లోనే ఉందన్నారు. అమ్మ ప్రేమ గురించి ఎంత చెప్పినా తక్కువే అన్నారు. ఈ కార్యక్రమంలో సీఎం విజయ, శ్రీలక్ష్మి, ఊహ, జయశ్రీ, సుభాషిణి, మహేష్, బుజ్జి తదితరులు పాల్గొన్నారు.

వరదయ్యపాలెం: అంతర్జాతీయ మాతృ దినోత్సవాన్ని పురస్కరించుకుని డైనమిక్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆదివారం సామూహిక అమ్మ ఆశీస్సుల వేడుక నిర్వహించారు. భావి తరానికి అమ్మ గొప్పతనాన్ని, త్యాగాలను తెలిపే రీతిలో ఈ కార్యక్రమాన్ని వినూత్న రీతిలో నిర్వహించారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ మారుతున్న పరిస్థితుల్లో అమ్మకు విలువ తగ్గిపోతోందని ఆవేదన వ్యక్తం చేశారు. యువత చెడు ప్రభావాలకు గురై, తల్లిదండ్రులను మానసిక ఆందోళనకు గురి చేస్తున్నారన్నారు. ఇలాంటి పరిస్థితులు మారాలంటే చిన్న తనం నుండే తల్లిదండ్రులు, గురువులు సంస్కారంతో కూడిన విద్యకు ప్రాధాన్యం ఇవ్వాలని పిలుపునిచ్చారు. డైనమిక్ బాలకష్ణ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో అమ్మ కోసం పేరుతో అందరితో ప్రతిజ్ఞ చేయించారు. ఆశీస్సుల వేడుకలో పాల్గొన్న అందరికీ బహుమతులు ప్రదానం చేశారు. సమావేశంలో ఇందిరానగర్ సర్పంచ్ సల్లా వీరభద్రమ్, యోగ గురువు సురేష్ నాయుడు, సామాజిక సేవాకర్తలు ఇనుప రాజేంద్ర, సుబ్బరామయ్య, ఎంటెక్ బాబు, డాక్టర్ అనూష, డాక్టర్ లోకేశ్వరి, డైనమిక్ నాగ ప్రసాద్, మాడస్వామి, రామ సుబ్బయ్య, లక్ష్మి నారాయణ, గోపి, శంకర్, నారాయణ, డేవిడ్, మొహమ్మద్ తదితరులు పాల్గొన్నారు.

కార్మికులకు అంబలి పంపిణీ



ప్రజాశక్తి-తిరుచానూరు: దామినేడు ఇందిరమ్మ హౌసింగ్ కాలనీలో ఏఐటీయూసీ ఆధ్వర్యంలోని ఆటో స్టాండ్ వద్ద తిరుపతి గంగజాతర సందర్భంగా అంబలి పంపిణీ కార్యక్రమాన్ని తిరుచానూరు గ్రామపంచాయతీ సర్పంచ్ రామచంద్రారెడ్డి ప్రారంభించారు. ఏఐటియుసి చంద్రగిరి నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి చంద్రశేఖర్‌రెడ్డి, బ్రాహ్మణపట్టు ఎంపిటీసీ సభ్యులు యోగానందరెడ్డి, ఆటో యూనియన్ నాయకులు వెంకటేష్ రెడ్డి, దయానంద్, సుబ్రహ్మణ్యం పిళ్లై, వాసు, వెంకీ, దాము, సురేష్, శ్రీనివాసులు, లక్ష్మీ, ఆటో కార్మికులు, ఇందిరమ్మ హౌసింగ్ కాలనీ ప్రజలు పాల్గొన్నారు.

ఇప్పతాంగల్‌లో డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహావిష్కరణ




ప్రజాశక్తి - పుత్తూరు టౌన్ : నారాయణవనం మండలం ఇప్పతాంగల్ గ్రామంలో ఆదివారం దళితుల హక్కుల పోరాట సమితి జిల్లా ఉపాధ్యక్షులు డి మహేష్ ఆధ్వర్యంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహావిష్కరణ చేపట్టారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా డిహెచ్‌పిఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కరవది సుబ్బారావు, విశ్రాంత ఎంఈవో జయరావు, నాగేంద్రరావు, కుప్పయ్య, గ్యాస్ రవి, అపరంజి పాల్గొని విగ్రహ ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ప్రపంచ మేధావిని భారతదేశానికి భారత రాజ్యాంగాన్ని అందించారని.. అందరికీ సమానంగా హక్కులు కల్పించాలని కోరారు. కార్యక్రమంలో దళిత నాయకులు మంగయ్య, ధనపాల్, చిన్నం కాలయ్య, లక్ష్మణ్‌మూర్తి, వెంకటేష్, ధనుంజయులు, ఆర్మూర్ సాయి రమేష్, భాస్కర్, వెంకటేష్, సుబ్బయ్య తదితరులు పాల్గొన్నారు.

రక్తదాన శిబిరం విజయవంతం



ప్రజాశక్తి-పుత్తూరు టౌన్: సినీ నటుడు జూనియర్ ఎన్టీఆర్ 40వ పుట్టినరోజు వేడుకలు పురస్కరించుకొని వారంరోజులు పాటు జరిగే వార్షికోత్సవాలలో మొదటిరోజు ఆదివారం పుత్తూరులోని హిమజ స్కూల్‌లో రక్తదాన శిబిరం నిర్వహించారు. సుమారు 105 మంది రక్తదానం చేశారు. కార్యక్రమంలో సుబ్బు శెట్టి, పిండి కృష్ణ, పద్దు, మణి, హేమంత్ హరి,హేమకుమార్, దుర్గాప్రసాద్, అభి ఐతం, భాస్కర్, ఉదయ్, కౌశిక్, గాంధీ, శంకర్, మనోజ్, సుధాకర్, నిరంజన్, ఎన్టీఆర్ అభిమానులు అత్యధిక సంఖ్యలో పాల్గొన్నారు.

టెక్నాలజీని భావితరాలకు అందించాలి



ప్రజాశక్తి - గూడూరు టౌన్: నిత్యజీవితంలో టెక్నాలజీని అనుసంధానం చేసేందుకు విద్యార్థులు నేర్చుకున్న టెక్నాలజీని భావితరాలకు అందజేసేలా స్కిల్స్ ప్రదర్శించేందుకు 24 గంటలు హ్యాకథాన్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని ఆదిశంకర ఇంజనీరింగ్ కళాశాల డైరెక్టర్ మోహన్ తెలిపారు. ఆదివారం గూడూరు పట్టణ సమీపంలోని ఆదిశంకర ఇంజినీరింగ్ కళాశాలలో కంప్యూటర్ సైన్స్ విభాగం ఆధ్వర్యంలో హ్యాకథాన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో కళాశాల ఏవో రామయ్య , హెచ్‌వోడీలు తదితరులు పాల్గొన్నారు.

త్రినేత్ర పిరమిడ్ ధ్యానాలయంలో ఆత్మజ్ఞాన బోధన






ప్రజాశక్తి - పుత్తూరు టౌన్ : పట్టణంలోని త్రినేత్ర పిరమిడ్ ధ్యానాలయంలో ఆదివారం ఆత్మ జ్ఞాన బోధన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కడప జిల్లా ప్రొద్దుటూరు కు చెందిన మాస్టర్స్ సింధూర, రవిశంకర్ రెడ్డి దంపతులు విచ్చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రాపంచిక జీవితంలో డబ్బులు అనేది కనీస అవసరాలకు చాలా ముఖ్యమైనదన్నారు. అలాగే ఆధ్యాత్మిక మార్గంలో ప్రాణ శక్తి, విశ్వ శక్తి సైతం అంతే ప్రధానమైందన్నారు. కార్యక్రమంలో సుబ్రహ్మణ్యం, పురుషోత్తమ శెట్టి, సుజాత, గిరి వర్మ, మదన, ధ్యాన మిత్రులు పాల్గొన్నారు.

కర్ణాటక ఎన్నికల్లో కాంగ్రెస్ సంచలన విజయం



ప్రజాశక్తి-గూడూరు టౌన్ : కర్ణాటకలో కాంగ్రెస్ పార్టీ గెలుపునకు ఆత్మవిశ్వాసం, సమన్వయం కారణమయ్యాయని, అన్నివర్గాల ఐక్యతతో సాధించిన ఈ విజయం రాబోవు పార్లమెంట్ ఎన్నికల్లో పునరావతం అవుతుందని వెంకటగిరి, సర్వేపల్లి నియోజకవర్గాల కాంగ్రెస్ పార్టీ ఇన్‌ఛార్జిలు పంటా శ్రీనివాసులరెడ్డి ,పూల చంద్రశేఖర్ అన్నారు. కర్ణాటక ఎన్నికల్లో కాంగ్రెస్ అఖండ విజయం సాధించగా దేశవ్యాప్తంగా కాంగ్రెస్ శ్రేణులు సంబరాలలో మునిగిపోయారన్నారు. కార్యక్రమంలో చిల్లకూరు, గూడూరు అధ్యక్షులు వేమయ్య, నాగభూషణం, సుబ్బారావు, గయాజ్ వుద్దీన్, మూర్తి తదితరులు పాల్గొన్నారు.

ప్రహరీ నిర్మాణం పూర్తయ్యేనా..!



ప్రజాశక్తి-శ్రీకాళహస్తి రూరల్: తెలుగుదేశం పార్టీ అధికారంలో ఉన్నప్పుడు అప్పటి రోడ్డు మరియు భవనాలశాఖ మంత్రి దివంగత బొజ్జల గోపాలకష్ణారెడ్డి చేతుల మీదుగా 1999లో మండల ప్రజా పరిషత్ కార్యాలయ భవనాన్ని ప్రారంభించారు. ఇప్పటికీ 24 సంవత్సరాలు పూర్తి అవుతున్నప్పటికీ పూర్తిస్థాయిలో ప్రహరీ నిర్మాణం పూర్తి కాలేదు. ఈ మండల ప్రజాపరిషత్ కార్యాలయ ఆవరణలో వ్యవసాయశాఖ, ఎంఈవో, భవిత పాఠశాల, ఉపాధి హామీ కార్యాలయం, మండల మహిళా సమైక్య కార్యాలయం, సీడీపీవో కార్యాలయం, గహ నిర్మాణశాఖ కార్యాలయం ఉన్నాయి. అయితే ఈ ప్రాంగణంలో ప్రహరీ లేకపోవడం గమనార్హం. కార్యాలయం చుట్టూ ప్రహరీ లేకపోవడంతో తాగుబోతులు, ఆకతాయిలు, దొంగలు కార్యాలయాల ఆవరణలోకి ప్రవేశించే అవకాశాలు ఎక్కువగానే ఉన్నాయి. గతంలో మండల వ్యవసాయ అధికారి కార్యాలయంలో చోరీ జరిగినట్లు సమాచారం. ఇప్పటికైనా అధికారులు, ప్రజా ప్రతినిధులు వెంటనే స్పందించి మండల ప్రజా పరిషత్ కార్యాలయం చుట్టూ పూర్తి స్థాయిలో ప్రహరీ నిర్మించాలని ప్రజలు కోరుతున్నారు. ఈ విషయమై ఎంపీడీవో ప్రేమ్‌రాజ్ కుమార్‌ను వివరణ కోరగా పూర్తిస్థాయిలో ప్రహరీ పూర్తికాని విషయం వాస్తవమేనని.. ఉన్నతాధికారులకు నివేదికను పంపి ప్రహరీ నిర్మాణం పూర్తి అయ్యేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు.

'రాష్ట్రాభివృద్ధి జగన్‌మోహన్‌రెడ్డికే సాధ్యం'



ప్రజాశక్తి-పెళ్లకూరు: పెళ్లకూరు మండలంలోని పెన్నేపల్లి గ్రామంలో ఆదివారం సూళ్లూరుపేట శాసనసభ్యులు, టీటీడీ బోర్డు మెంబర్ కిలివేటి సంజీవయ్య ఆధ్వర్యంలో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం జరిగింది. గ్రామ సర్పంచ్ లక్ష్మి, చక్రపాణి దంపతులు గజమాలతో ఘనంగా సత్కరించారు. ఇంటింటికి వెళ్లి ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు అందుతున్నాయా లేదా ఆరా తీశారు. కార్యక్రమంలో మండల ఎంపీపీ పోలంరెడ్డి శేఖర్‌రెడ్డి, జడ్పిటిసి ప్రిస్కిల్లా, వైఎస్సార్సీపీ మండల ప్రెసిడెంట్ సుధాకర్, చైతన్యకృష్ణారెడ్డి, మద్దాలి సోమశేఖర్ రెడ్డి, సురేష్ రెడ్డి, అన్ని శాఖల అధికారులు, వైయస్సార్సీపి ఎంపీటీసీలు ,సర్పంచులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

దరఖాస్తుల ఆహ్వానం

ప్రజాశక్తి-గూడూరు టౌన్: గూడూరు ప్రభుత్వ ఐ.టి.ఐ కళాశాలలో 2023-2024 సంవత్సరంలో ప్రవేశం కోసం ఆన్‌లైన్‌లో నమోదు చేసుకోవాలని కళాశాల ప్రిన్సిపల్ శ్రీరాములురెడ్డి పేర్కొన్నారు. ఆసక్తిగల అభ్యర్థులు http://iti.nic. in వెబ్‌సైట్‌లో ఆసక్తిగల అభ్య ర్థులు ఈ నెల 14 నుండి జూన్ 6 లోపు నమోదు చేసుకోవా లన్నారు. ఏమైనా సందేహాలు ఉంటే ఫోన్‌నంబర్లు 9966508259, 9676131907, 9885508176 లను సంప్రదించాలని ఆయన కోరారు.

చేపల వేటకు వెళ్లి తాత ఇద్దరు మనవళ్లు మృతి



ప్రజాశక్తి-యర్రావారిపాలెం: మండలంలోని ఎల్లమంద పంచాయతీ తంబిరెడ్డిగారిపల్లి సమీపంలోని మడుగులో నాగముని(65) తన మనవళ్లతో కలిసి ఆదివారం సాయంత్రం 4 గంటల ప్రాంతంలో చేపల వల తీసుకొని చేపలు పట్టడానికి మడుగులోకి వెళ్లాడు. ప్రమాదవశాత్తు నాగముని చేపల వలలో చిక్కుకుపోవడంతో గమనించిన మనవళ్లు మణికంఠ(12), జగదీష్ (14) మునిగిపోయిన తన తాతను కాపాడటం కోసం మడుగులో దిగడంతో వాళ్లు సైతం వలలో చిక్కుకొని మునిగిపోయి ఊపిరాడక మృతిచెందారు. సెలవులు కావడంతో మదనపల్లి నుంచి తన తాత ఇంటికి మనవళ్లు వచ్చారు. పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని పరిశీలించి కేసు నమోదు చేసినట్లు ఎస్సై వెంకటేశ్వర్లు తెలిపారు.

రామచంద్రాపురం బావిలో కడప వాసి మృతదేహం

ప్రజాశక్తి-తిరుపతి అర్బన్: రామచంద్రాపురంలోని ఓ బావిలో కడప వాసి మృతదేహం ఆదివారం లభ్యమైంది. మృతుడు వద్ద లభించిన ఆధారాలతో కడప పట్టణం ఆచారి కాలనీకి చెందిన వెంకటాచారి(48) గా గుర్తించారు. ఎస్సై గిరిజారెడ్డి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

రేషన్ బియ్యం స్వాధీనం



ప్రజాశక్తి-పెళ్లకూరు: పెళ్లకూరు మండలంలోని పునబాక ఎస్టి కాలనీలో ఆదివారం లారీలో 60 బస్తాల రేషన్ బియ్యంను అక్రమంగా తరలిస్తుండగా విజిలెన్స్ సిఐ కె.ఆర్ శేఖర్ రెడ్డి తన సిబ్బందితో కలిసి దాడులు నిర్వహించి పట్టుకున్నారు. పట్టుకున్న రేషన్ బియ్యం సీఎస్ డీటీ ఓబయ్య సహాయంతో మూడో నంబర్ రేషన్ షాప్‌నకు తరలించి పట్టుబడిన వాహనాన్ని పోలీస్ స్టేషన్ కు అప్పగించి కేసు నమోదు చేసే దర్యాప్తు చేస్తున్నారు.

వాహనం ఢీకొని వ్యక్తికి గాయాలు

ప్రజాశక్తి-పుత్తూరు టౌన్: మున్సిపాలిటీ పరిధిలోని కేఎం అగ్రహారం వద్ద ఆదివారం గుర్తు తెలియని వాహనం ఢీకొని భాస్కర్ అనే వ్యక్తికి తీవ్ర గాయాలయ్యాయి. స్థానికులు గుర్తించి చెన్నైకు చెందిన భాస్కర్‌ను పుత్తూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

బీజేపీ నాయకులపై దాడి దారుణం


ప్రజాశక్తి - గూడూరు రూరల్ : బీజేపీ నాయకులపై దాడి దారుణమని.. సీఎం పర్యటన సందర్భంగా బీజేపీ నాయకులు మొగరాల సురేష్‌పై పోలీస్ అధికారులు దాడులు చేయడం హేయమైన చర్య అని మాజీ ఎమ్మెల్యే సునీల్‌కుమార్ పేర్కొన్నారు. ఆదివారం టీడీపీ కా ర్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో సీఎం జిల్లా పర్యటనకు వస్తే ప్రతి పక్షాలు, ప్రజలు తమ సమస్యలను చెప్పుకునేందుకు అవకాశం కల్పించే వారని తెలిపారు. బీజేపీ నాయకులు సీఎంకి వినతిపత్రం ఇచ్చేందుకు వస్తే వారిపై పోలీసులు దాడులు చేయడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. బీజేపీ నాయకులపై దాడి చేసిన పోలీసులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

భిక్షాటనతో వజ్రమ్మ నిరసన



ప్రజాశక్తి-ఓజిలి: మధ్యాహ్న భోజన కార్మికురాలు వజ్రమ్మతోపాటు ఆశ వర్కర్ల్ యూనియన్ జిల్లా అధ్యక్షురాలు లక్ష్మి ,జిల్లా కార్యదర్శి కష్ణమ్మ మండల విద్యాశాఖ కార్యాలయం ఎదుట ఆదివారం భిక్షాటన చేస్తూ నిరసన తెలిపారు. గత 20 రోజులుగా సిఐటియు ఆధ్వర్యంలో మధ్యాహ్న భోజన కార్మికురాలు వజ్రమ్మ చేపడుతున్న నిరసన కార్యక్రమంలో సిఐటియు నాయకులు ఎస్. ముకుంద, ఆరూరు రమణయ్య మాట్లాడుతూ పాఠశాల విద్యార్థులకు 23 సంవత్సరాలుగా కడుపునిండా అన్నం పెట్టిన వజ్రమ్మ నేడు తనను విధుల్లోకి తీసుకోవాలని భిక్షాటన చేయడంతో ఇంతకంటే దౌర్భాగ్యం ఉంటుందా అని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఓ దళిత మహిళను నమ్మించి తెల్ల కాగితం పై సంతకాలు చేయించుకొని ఉద్యోగ భద్రత కల్పించకుండా మోసగించిన విద్యాశాఖ అధికారిణిపై జిల్లాస్థాయి అధికారులు చర్యలు తీసుకోవాలని తెలిపారు. కార్యక్రమంలో మధ్యాహ్నం భోజన కార్మికుల సంఘం జిల్లా అధ్యక్షురాలు కె విజయమ్మ , ఐద్వా మహిళా కన్వీనర్ చంద్రకళ , మధ్యాహ్న భోజన కార్మికులు పాల్గొన్నారు.

విజేతలకు బహుమతుల ప్రదానం



ప్రజాశక్తి-గూడూరు రూరల్: స్థానిక లిటిల్ ఏంజెల్స్ పాఠశాలలో జరిగిన సమ్మర్ క్యాంప్ చదరంగ పోటీల్లో జె. హేమంత్ గెలుపొందారు. ఈ సమ్మర్ క్యాంప్ ముగింపు కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ శ్రీకాంత్ రెడ్డి విజేతలకు బహుమతులు ప్రదానం చేశారు. ఈ సందర్భంగా శ్రీకాంత్ రెడ్డి మాట్లాడుతూ ఇటువంటి కార్యక్రమాలతో పిల్లల్లో మేధోశక్తి, ఏకాగ్రత పెంపొందిస్తుందన్నారు. కార్యక్రమంలో రాయ్ చెస్ అకాడమీ సమ్మర్ క్యాంప్ నిర్వాహకులు షరీఫా, అజీజ్, మోహన్, బషీర్, క్రీడాకారులు, తల్లిదండ్రులు, తదితరులు పాల్గొన్నారు.